W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-6-2025







## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

06



05

## వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ప్రజా ప్రభుత్వం

### మధిరలో రైతు భరోసా విజయోత్సవాలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము చేపట్టిన రైతు భరోసా పథకం అమలుకు గుర్తుగా మధిరలో విజయోత్సవాలు నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



05

## ఫారెస్ట్ ఆర్ఓఎఫ్ఆర్ భూమి పట్టాలలో అవకతవకలు

### ఫారెస్ట్ అధికారులు తప్పిదమా?

అప్పటి కెసిఆర్ ప్రభుత్వం రైతుల చిరకాల వాంఛాయన ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూ పట్టాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశాయి గిరిజన ప్రాంతాలలో గూడెంలలో తండాలలో రైతులు పట్టాలు అందుకొని సంబరపడ్డ సంఘటనలు గ్రామాలలో నెలకొన్నాయి అయితే ఒక ఓ గ్రామంలో గెట్ టు పంచాయితీ విషయంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూపట్టాల విషయంలో సంచల విషయాలు బయటికి వచ్చాయి రావులపాడు గ్రామానికి చెందిన సదరు వ్యక్తికి ఆర్ఓఎఫ్ఆర్ తన భూమి విస్తీర్ణం కంటే అదనంగా రెండు ఎకరాలు భూమి విస్తీర్ణం కలిసిందంటూ ఆ గెట్ టు పంచాయతీ విషయంలో ఆ సదరు రైతు నాకు రెండు ఎకరాల భూమి అదనంగా వచ్చింది.

## తల్లిదండ్రులకు మోయలేని భారంగా పిల్లల చదువులు

03

- ప్రతి ఏటా పెరిగిపోతున్న ఫీజులు
- ఎల్.కే.జి చదువులకే ఆస్తులు అమ్మే పరిస్థితి
- కార్పొరేట్ మాయలో విద్యావ్యవస్థ, తల్లిదండ్రులు
- ఒకప్పటి చదువుకి.. ఇప్పటికీ ఎంతో తేడా...?



విద్యా సంవత్సరం మొదలవుతుందనగానే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలవుతోంది. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు గుర్తొస్తేనే భయం వేస్తోంది.


# చదువు.. కొంటున్నారు

చదువులు మోయలేని భారంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఇందులో కూరుకు పోతున్నారు.

ఒకప్పుడు చదువంటే ఎంతో గౌరవం. తమ పిల్లలు మాలా కాకూడదు.. ఉన్నత చదువులు చదువు కోవాలనే కోరిక తల్లిదండ్రుల్లో బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ఇదే చదువంటే భయపడాల్సిన పరిస్థితి. ఒకప్పుడు డిగ్రీ నుంచి పీజీ వరకు చదివినా.. కనీసం ఐదు వేల రూపాయల వరకు ఖర్చు చేయని పరిస్థితి ఉండేది. 1వ తరగతి నుంచి పీజీ వరకు చదివి ఐఏఎస్ లు, ఐపీఎస్, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. కానీ 20ఏళ్లుగా చదువుల గతి తప్పింది. డబ్బుంటే తప్ప చదువులు ముందుకు సాగడం లేదు.

టేకులపల్లి
మహా



# మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి



**ఖమ్మం,మహా:** మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు·





## విద్యుద్ఘాతంతో పాడి గేదెలు మృతి

కారేపల్లి, మహా : మేతకు వెళ్ళిన పాడి గేదెలు రెండు భూమిపై పడి ఉన్న విద్యుత్ తీగలను తాకి విద్యుద్ఘాతంతో మృత్యువాత పడిన ఘటన మండల కేంద్రమైన కారేపల్లి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. కారేపల్లికి చెందిన ఇమ్మడి సీతారాములుకు చెందిన రెండు పాడి గేదెలు కారేపల్లి సుబ్బయ్యకుంట సమీపంలోని చేనులలో మేతకు వెళ్లాయి. చేనులో విద్యుత్ తీగలు భూమిపై పడి ఉండటం, వాటిని గేదెలు తాకటంతో అవి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ. 1.20 లక్షలు ఉంటుందని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే గేదెలు మృతి చెందాయని బాధితుడు ఆరోపిస్తున్నారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

# ఎర్రజెండా పేద ప్రజల అండ



**టేకులపల్లి - మహా:** మండలంలో పేద ప్రజలకు ఎర్ర జెండానే అండ సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్. మండ లంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరసిల పోరాట ాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ అయిత శ్రీరాములు అన్నారు. అర్హులైన నిరుపేదలకు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని నూతన గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. పెట్రాంచలక స్టేజి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా బాదావత్ రాందాస్ గూగులోత్ మంగ్యా ను. బొమ్మనపల్లి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా దేగల రమేష్ కోరుకొప్పల వెంకటేశ్వర్లు ను. బిల్లుడు తండా శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా భూక్య మోతి బానోతు విజయ ను. చింతా లంక శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా జోగా కృష్ణవేణి నాగేంద్రబాబును ఎన్నుకున్నామని తెలిపారు.

# 18 కుటుంబాలకు పొంగులేటి భరోసా



**కూసుమంచి, జూన్ 24, మహా:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ కారణాల రిత్య అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందిన మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేశారు. ప్రతి కుటుంబానికి రూ.10,000లను అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకబత్తిని రామారావు, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుదీర్ రెడ్డి, మొక్క ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, భీష్మ చారి, దేగల మాల్సుర్, ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ, ఇంటూరి పుల్లయ్య, కొండా మహిపాల్, బానోత్ నాగేశ్వరరావు, కణాతల నాగయ్య, వీరన్న, బానోత్ రవి, బానోత్ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్‌లో చేరిన ఉద్యమ నాయకులు



**నేలకొండపల్లి, జూన్ 24 మహా :** తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ సమక్షంలో ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు పార్టీలో చేరారు. ఖమ్మం జిల్లా ఉద్యమ జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు మంగళవారం హైద్రాబాద్ లో టీజేఎస్ కార్యాలయంలో కోదండరామ్ సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....జిల్లాలో పార్టీ ని తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జిల్లా లో పార్టీ ని మరింత పటిష్టంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ. నాయకులు బాబు, నాగేశ్వరరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**మధిర, మహా:** మధిర మండలంలోని మల్లవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడీఏ ఎస్. విజయ్ చంద్ర మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసా యం ద్వారా భూమి జీవశక్తి పెరిగి, నీటి నిల్వలు, మట్టి నాణ్యత మెరుగవుతాయని తెలిపారు. పంటలకు మంచి గిరాకీ లభిస్తుందని చెప్పారు. జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, గోమూత్రం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం వంటివి ఉపయోగించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కె. సాయిదీక్షిత్ మాట్లా డుతూ వరికి బదులుగా కూరగాయల పంటలు వేసే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని చెప్పారు.




## ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఇష్టారాజ్యం

విద్యా సంవత్సరం మొదలవుతుందనగానే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలవుతోంది. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు గుర్తొస్తేనే భయం వేస్తోంది. ప్రతి ఏటా ఒక పద్ధతి, ఒక విధానం అంటూ లేకుండా 20 నుంచి 50 శాతం పెంచుతున్న పాఠశాలలు బోలెడు ఉన్నాయి కేవలం ఫీజులే కాదు డోనేషన్లు, డెవలప్మెంట్ ఛార్జీలు, పుస్తకాలు, బ్యాగ్ లు, యూనిఫామ్ లు అని రకరకాల ఫీజుల పేరుతో దోపిడి జరుగుతోంది. రూ.లక్షలకు లక్షలు ఫీజులు ఒక ఎత్తయితే.. యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగుల ఇతరాల పేరుతో జరిగే దోపిడీ అంతా ఇంతా కాదు. కానీ మా పిల్లోడు ఫలానా కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నాడు.. అక్కడ చదివితేనే మంచి ర్యాంకులు వస్తాయి.. అక్కడ చదవడమే ఒక ప్రస్టేజ్ గా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. చదువులు మోయలేని భారంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఇందులో కూరుకుపోతున్నారు.



# చదువు.. కొంటున్నారు

**తల్లిదండ్రులకు మోయలేని భారంగా పిల్లల చదువులు**

- ప్రతి ఏటా పెరిగిపోతున్న ఫీజులు
- ఎల్.కే.జి చదువులకే ఆస్తులు అమ్మే పరిస్థితి
- కార్పొరేట్ మాయలో విద్యావ్యవస్థ, తల్లిదండ్రులు
- ఒకప్పటి చదువుకి.. ఇప్పటికీ ఎంతో తేడా...?

మహా ఫోకస్

ఒకప్పుడు చదువంటే ఎంతో గౌరవం. తమ పిల్లలు మాలా కాకూడదు.. ఉన్నత చదువులు చదువుకోవాలనే కోరిక తల్లిదండ్రుల్లో బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ఇదే చదువంటే భయపడాల్సిన పరిస్థితి. ఒకప్పుడు డిగ్రీ నుంచి పీజీ వరకు చదివినా.. కనీసం ఐదు వేల రూపాయల వరకు ఖర్చు చేయని పరిస్థితి ఉండేది. 1వ తరగతి నుంచి పీజీ వరకు చదివి ఐఏఎస్ లు, ఐపీఎస్, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. కానీ 20ఏళ్లుగా చదువుల గతి తప్పింది. డబ్బుంటే తప్ప చదువులు ముందుకు సాగడం లేదు. కనీసం ఎల్.కే.జి చదవాలన్నా లక్షలకు లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. కార్పొరేట్ రంగం అన్ని రంగాల్లోకి చొరబడినట్టే విద్యారంగంలోకి కూడా అడుగుపెట్టి.. చదువంటే ప్రభుత్వ బడిలో చెప్పేది కాదు.. తాము నిర్ణయించేదన్నట్టు శాసిస్తున్నారు. ఈ కార్పొరేట్ మాయంలో పేదవాడి నుంచి మధ్య తరగతి వరకు అంతా చిక్కుకుని లక్షలకు లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. సగటు తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులపాలవుతున్నారు. అమ్మో ఏంటీ చదువులు అని భయపడిపోతున్నారు...

## ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం

ప్రైవేట్ విద్యాసంస్థల నిరంకుశత్వంపై ప్రభుత్వాలు, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, అందుకే ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయని ప్రజలు మండ పడుతున్నారు. ఎల్.కె.జి, యు.కె.జి వంటి ప్రాథమిక స్థాయి విద్యకే కొన్ని కార్పొరేట్ పాఠశాలలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న దాఖలాలు జిల్లాలో ఉన్నాయని చెబుతున్నారు.




## భారమైన ప్రైయివేట్ విద్య

ప్రభుత్వ అధికారులు నియంత్రణకు చర్యలు చేపడుతున్నామంటున్నారు. అయినా విద్యా సంవత్సరాలు గడుస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు రావట్లేదు. ముఖ్యంగా సామాన్య జనాలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. ఇప్పటికే పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రైవేట్ పాఠశాలల యా జమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి నెలన్నర క్రితం నుంచే ఉంది. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు జరుగుతుంటే.. ఇటు ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కానిచ్చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే ప్రైవేటు పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టేస్తున్నారు.

## చదువు కాదు.. అంతా దోపిడీనే..

వాస్తవంగా పాఠశాలల్లో చదువు మాత్రమే చెబుతారు. వ్యాపారాలు చేయరు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం.. చదువుతో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, ఇటీవల విద్యా కానుక కిట్లు ఇస్తారు. ఇవి పూర్తిగా ఉచితం. పైగా తల్లికి వందనం, అమ్మఒడి పేర్లతో పిల్లల్ని బడికి పంపినందుకు ఎదురు డబ్బులు ఇస్తోంది ఏపీ ప్రభుత్వం. అయితే ప్రభుత్వ పాఠశాలకు వెళ్తే.. మా పిల్లోడు సరిగా చదువుకోడన్న అపోహ.. కొన్ని చోట్ల పాఠశాలల దుస్థితి, మరికొన్ని చోట్ల ఉపాధ్యాయులు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఇవన్నీ సగటు పేద, మధ్య తరగతి వర్గాల్ని ప్రైవేటు, కార్పొరేట్ వైపు చూసేలా చేస్తున్నాయి. తీరా అక్కడ పాఠశాలకు వెళ్తే.. విద్యాసంవత్సరం తొలి నెలలో జరిగే వ్యాపారం అంతా ఇంతా కాదు. అసలు ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించడమే ఒక తప్పు. దీనికి తోడు తమ పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు, బ్యాగులు విక్రయించేస్తున్నారు. 1వ తరగతి పిల్లాడికి పుస్తకాలు కొనాలంటే సుమారు 4 నుంచి 7వేలకు ఉంటుంది. అదే పదవ తరగతికి అయితే 8 నుంచి 11వరకు ఉంటుంది. ఇది కేవలం పుస్తకాలు మాత్రమే. ఇక టై,బెల్ట్, షూ,యూనిఫాం ఇలా చాలానే ఉన్నాయి. ఆ యాడ్ ఈ యాడ్ అంటూ మధ్యలో వసూళ్ల ప్రక్రియ కూడా ఉంటుంది. ఈ వ్యాపారం మొత్తం పాఠశాలల్లో బహిరంగంగా జరుగుతోంది. బయట మార్కెట్‌తో పోల్చితే పాఠశాలల్లో విక్రయించే వివిధ సామగ్రి ధరలు నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. కుటుంబంలో ఇద్దరు పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న చోట రూ. 15 వేల నుంచి 20 వేల వరకు కేవలం వస్తువుల కొనుగోలుకే వెచ్చించాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వాస్తవంగా ఇది మధ్య తరగతి వర్గాలకు మోయలేని భారం. సంవత్సరానికి ఒ క్కో విద్యార్థికి రూ.80 నుంచి 2లక్షల వరకు వెచ్చించే పరిస్థితులు అనంతపురం జిల్లాలో ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ఈ దోపిడీ 90శాతం జరిగిపోయింది.

# పది రోజులు.. ఐదు జ్యోతిర్లింగాలు

**ప్రత్యేక రైలు యాత్ర ప్రారంభం.. రైల్వేశాఖ, ఐఆర్సీటీసీ సంయుక్త ప్రకటన**

**ఖమ్మం సిటీ, మహా:** తెలుగు రాష్ట్రాల భక్తుల కోసం రైల్వేశాఖ, ఐఆర్సీటీసీ సంయుక్తంగా ప్రత్యేక రైలు యాత్రను ప్రకటించింది. జూలై 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు పది రోజుల పాటు జరిగే ఈ యాత్రలో ఐదు ప్రముఖ జ్యోతిర్లింగాలు, పుణ్యక్షేత్రాలను దర్శించే అవకాశం కలుగుతుంది. ఈ వివరాలను ఐఆర్సీటీసీ టూరిజం సంయుక్త ప్రధాన మేనేజర్ డి.ఎస్.జి.పి. కిషోర్ అధికారికంగా వెల్లడించారు. ఈ ప్రత్యేక యాత్రలో భాగంగా భక్తులు మహాకాళేశ్వర్ (ఉజ్జయిని), ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్ లను దర్శించవచ్చు. అదనంగా ఎల్లోరా గుహలు, మోవ్, నాగ్‌పూర్ వంటి పుణ్యప్రదేశాలు కూడా పర్యటించేందుకు అవకాశముంటుంది. ఈ యాత్రకు ఎస్‌సీజెడ్‌బీజీ43 అనే ప్యాకేజీ కింద నమోదు జరుగుతుంది. హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ నుండి ప్రారంభమయ్యే ఈ యాత్ర రైలు కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముద్ఖడ్, పూర్ణ స్టేషన్ల మీదుగా సాగుతుంది. ప్రయాణికుల సౌకర్యార్థం రైలు, బస్సు, హోటల్ వసతులతో పాటు మూడు పూటల భోజనం (ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం), తాగునీటి బాటిల్స్, టూర్ గైడ్ సేవలు కల్పిస్తారు. స్టేషన్ల నుండి దేవాలయాలకు ప్రత్యేక బస్సు వసతి ఉచితంగా ఉంటుంది. ప్రతి కోచ్‌కు ఒక సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాల భద్రత కల్పించబడుతుంది. ప్రయాణికులకు బీమా సదుపాయం కూడా ఉంటుంది. ఈ యాత్రలో పాల్గొనదలచిన



భక్తులు ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఐఆర్సీటీసీ సూచించింది. బుకింగ్‌కు సంబంధించిన వివరాల కోసం క్రింద ఉన్న ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు: 97013 60701, 92814 95843, 92810 30750, 92810 30749 అలాగే www.irctctourism.com అనే అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.ళ్ళొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.

**టికెట్ ధరలు మూడు తరగతుల్లో**

ఈ యాత్రకు భక్తులు తమ సామర్థ్యాన్ని బట్టి వివిధ తరగతుల్లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

సాధారణ స్లీపర్ టికెట్: ?14,700

మూడవ శ్రేణి శీతలీకృత (ఏసీ-3): 22,900

రెండవ శ్రేణి శీతలీకృత (ఏసీ-2): 29,900

ఒక్కో రైలులో 718 మంది వరకు ప్రయాణించవచ్చు. ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు ఉంటారు. వారు ప్రయాణికులకు అన్ని విషయాల్లో సహకరిస్తారు.

## ఫీజుల నియంత్రణను చేయండి

**నేలకొండపల్లి, జూన్ 24 మహా:** జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పై నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్, డీఈవో లను ఆఫ్ ఈస్ట్ జోన్ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఈఓ ఎస్.సత్యనారాయణ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవటం తో ప్రైవేట్ పై వెళ్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## భీమా రూ.3 లక్షలు అందజేత

**నేలకొండపల్లి, జూన్ 24 మహా:** మండలం లోని గువ్వలగూడెం గ్రామంలో భీమా నిధి రూ.3 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. గ్రామానికి చెందిన సాయి జ్యోతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు రావెళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందారు. అమె రుణం ద్వారా ఇన్సూరెన్స్ చెల్లించటంతో రూ.3 లక్షల భీమా నిధి ని మంజూరు చేశారు. మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సురేఖ, గ్రామ పెద్దలు జిల్లపల్లి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వర్లు. వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## పీఎస్ఆర్ రోడ్డు అరవ అడుగుల వెడల్పు

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పీఎస్ఆర్ రోడ్డును అరవ అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. నగరంలో వాహనాల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు మంగళవారం పట్టణ ప్రణాళికా శాఖ అధికారులు రహదారి విస్తరణకు సంబంధించిన గీతలు గీయడం (మార్కింగ్) పనిని ప్రారంభించారు. ఈ ప్రక్రియలో రోడ్డుకు ఇరువైపులా గీతలు వేసి, నిర్మాణాలకు సంబంధించిన సరిహద్దులను గుర్తిస్తున్నారు. ఈ విస్తరణతో వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరమయ్యే అవకాశం ఉంది. అలాగే ట్రాఫిక్ అడ్డంకులు దాదాపుగా తొలగిపోతాయని అధికారులు భావిస్తున్నారు. నగర అభివృద్ధి దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు కాగా, ఖమ్మం ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి హైస్కూల్ విద్యార్థుల కు మంగళవారం ఖమ్మంకు చెందిన దాత నోట్ పుస్తకాలను వితరణ చేశారు. ఖమ్మంకు చెందిన పెనుగొండ వరప్రసాదరావు తన మనుమరాలు హైదరాబాజ్‌లో ఉంటున్న యశ్వ పుట్టినరోజు పురస్కరించుకోని విద్యార్థులకు 6 నోట్ పుస్తకాల చొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో యశ్వ తల్లిదండ్రులు దీప్తి, శ్రీకాంత్, పాఠశాల హెచ్ఎం అజ్మీర పద్మ, ఉపాధ్యాయులు బి.బాసు, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, కమల, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రైతు భరోసా సంబరాలు

**ఖమ్మం రూరల్ మహా:** ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రైతు భరోసాపై సంబురాలు ఘనంగా నిర్వహిం చారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పొంగిలేటికి తుమ్మల నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర



ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది. ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం నాయకులు మద్ది మల్లారెడ్డి బండి జగదీష్ తేజావత్ పంతులు నాయక్ మద్ది వీరారెడ్డి కేతినేని వేణు మొక్క శేఖర్ గౌడ్ కుర్నాలరావు తోట వీరభద్రం బండి మల్లికార్జున్ గుగ్గంటి సురేష్ రవికుమార్ దండ్యాల వెంకటేశ్వర్లు నాగండ్ల శ్రీనివాస్ లింగ శ్రీనివాస్ బానోత్ రాములు,కీమా సుదర్శన్ యాలక మణి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఫారెస్ట్ ఆర్ఓఎఫ్ఆర్ భూమి పట్టాలలో అవకతవకలు

**ఓ రైతుకు తన విస్తీర్ణం కంటే అదనంగా రెండు ఎకరాలు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూపట్ట**

**ఫారెస్ట్ అధికారులు తప్పిదమా? .. గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పిదమా?**

**టేకులపల్లి - మహా :** అప్పటి కెసిఆర్ ప్రభుత్వం రైతుల చిరకాల వాంఛాయన ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూ పట్టాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశాయి గిరిజన ప్రాంతాలలో గూడెంలలో తండాలలో రైతులు పట్టాలు అందుకొని సంబరపడ్డ సంఘటనలు గ్రామాలలో నెలకొన్నాయి అయితే ఒక ఓ గ్రామంలో గెట్ టు పంచాయితీ విషయంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూపట్టాల విషయంలో సంచల విషయా లు బయటికి వచ్చాయి రావులపాడు గ్రామానికి చెందిన సదరు వ్యక్తికి ఆర్ఓఎఫ్ఆర్ తన భూమి విస్తీర్ణం కంటే అదనంగా రెండు ఎకరాలు భూమి విస్తీర్ణం కలిసిందంటూ ఆ గెట్ టు పంచాయతీ విషయంలో ఆ సదరు రైతు నాకు రెండు ఎకరాల భూమి అదనంగా వచ్చింది. నాది ఏమి పీకుకోగలరు అని భూపంచాయతీలో పక్క రైతుతో వాదించ దంతో ఈ విషయం చర్చనీయంశంగా



గా మారింది అది ఎలా సాధ్యం ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూ చట్టంలో లోపాలు ఎలా గుర్తించలేకపోయారు అధికారులు అనే విషయం అక్కడున్న పెద్ద మనుషులకు ఆ తండావాసులకు అంతుచిక్కడం లేదు దీనిని సదరు రైతుకు ఆయన ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి కంటే అతనికి అదనంగా రెండు ఎకరాలు ఎలా విస్తీర్ణం రావడం సాధ్యపడింది ఈ లోపం రాష్ట్రవ్యాప్తంగా ఉందా అనే సందేహాలు వెలుగులోకి వస్తున్నాయి ఫారెస్ట్ అధికారులు ఈ విషయం పైన దృష్టి సాదించి సమస్యను పరిష్కరించగలరని రైతులు కోరుతున్నారు.

## మహిళ ఉత్పత్తులు మహిళ మార్ట్‌లో అమ్మకాలు

**కారేపల్లి, మహా :** మహిళ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన వస్తువులను ఖమ్మంలో ఏర్పాటు చేసిన మహిళ మార్ట్‌లో అమ్మకాని పెట్టవచ్చని కారేపల్లి ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్వయంసహాయక సంఘాల సభ్యులు పండిరచిన పంటలు, జొన్నలు, సజ్జలు, ఉలువలు, కందులు, పెసలు, బబ్బర్లు వంటి చిరు ధాన్యాలు, వాటి పిండి, స్వీట్లు, పాలఉత్పత్తులు, పచ్చళ్లు వంటివి ఖమ్మం మహిళా మార్ట్ లో అమ్మకానికి పెట్టవచ్చుకోవచ్చన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులన్నీ మహిళా మార్ట్‌కు పంపిస్తే మార్ట్‌లో అమ్మకానికి పెడతారని ఆఉత్పత్తుల పైకాన్ని మహిళలకు మహిళా సమాఖ్య ద్వారా చెల్లిస్తారని



తెలిపారు. అటవీ యేతర ఉత్పత్తుల్లైనటువంటి తేనే,కుంకుడు కాయలు, చింత పండు, వేప నూనె, నేలవేము, శతావరి ఐంక, కొండ చీపుర్లు, ఇస్తారాకులు వంటివి సేకరించి ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా అమ్మకాలకు పెట్టవచ్చన్నారు. కారేపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘం సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కోరారు. ఈ సమావేశంలో సీసీలు చైతన్య, పుష్ప, గౌసియా, అనిల్, సోందు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం బొక్కలతండా ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 13లక్షలతో చేపట్టనున్న ఈ పనులను ఎంఈవో దుగ్గిరాల



జయరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో మౌళిక వసతులు లేని పాఠశాలలను గుర్తించి మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బక్కలతండా పాఠశాలలో గతంలో ఉన్న తరగతి గదులు కూలిపోయేదశలో ఉండటంతో వాటిని కూల్చివేసి కొత్తగా తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టటం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను పరీక్షించారు. ఈకార్యక్రమంలో ఏఈ బీ.సురేష్, ఉపాధ్యాయులు వాంకుడోత్ మంగీలాల్, వీ.విజయలక్ష్మి, కాంట్రాక్టర్ తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**టేకులపల్లి - మహా :** జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, కొకైన్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు బానిసైతే యువత జీవితాలు నాశనం అవుతాయని వెల్లడించారు. యువత భవిష్యత్తుని అంధకారం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో నడవాలన్నారు. పెడ్ కొట్టలలో మత్తుపదార్థాల వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలలు ప్రజలకు వివరించారు. నేటి సమాజంలో మహిళలు, చిన్నపిల్లలపై జరిగే ఆకృత్యాలు వాటి నివారణ కోసం ప్ర భుత్వం రూపొందించిన దిశ చట్టం, రక్షణ చర్యలపై ప్రజలకు వివరించారు. మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడుతారని అన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆలకుంట రాజేందర్, కానిస్టేబుల్స్ రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ప్రజా ప్రభుత్వం



**మధిర, మహా:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము చేపట్టిన రైతు భరోసా పథకం అమలుకు గుర్తుగా మధిరలో విజయోత్సవాలు నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం, 18 రోజుల్లో రుణమాఫీ, భరోసా, బోనస్ వంటి పథకాల అమలు సాధించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బందారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, షేక్ షన్ను, అల్లాడి గోపాలరావు, మైలవరపు శ్రీలక్ష్మి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## భరోసా పైకం బకాయిల కింద జమ

కారేపల్లి, మహా : రైతు పెట్టుబడికి రాష్ట్రం ప్రభుత్వం ఎకరాకు రూ. 6వేలు రైతు ఖాతలో జమ చేస్తే వాటిని బ్యాంకర్లు బకాయిల క్రింద జమ చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం



చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుభరోసా పైకాన్ని రైతులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్‌బీఐ మేనేజర్ కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా విడుదల చేయటంతో రైతులు పెట్టుబడికి అసరాగా ఉంటుందని బ్యాంకులకు వెళ్లగా బ్యాంకర్లు రుణాలు రెన్యూవల్‌చేసుకోలేదని డబ్బులు ఇవ్వకుండా వెనుకకు పంపుతున్నారన్నారు. రైతు భరోసాతో పాటు పెన్షన్ పైకం, ఉపాధీ కూలీ పైకం, పంట నష్టపరిహార పైకాలు రైతులకు ఇవ్వకుండా బ్యాంకర్లు ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. రైతులు గతంలో మ్యాన్యూవల్ పహాణీపై రుణాలు తీసుకున్నారని ప్రస్తుతం అవి చెల్లక తప్పని సరిగా భూమి పాస్ పుస్తకాలుంటేనే రెన్యూవల్ చేస్తుండటంతో పేదల రుణాలు రెన్యూవల్‌కు నోచుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేస్తామని తెల్పటంతో రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని మాఫీ సగంలోనే ఆపి వేయటంతో రుణాలు గడువుతీరిన బకాయిలుగా మారాయన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాష్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కల్తి భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసాలో ఘన విజయం



**అశ్వారావుపేట, మహా:** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం విజయవంతంగా అమలవుతోంది. కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయి పెట్టుబడి సహాయం జమ కావడం గర్వకారణమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. తర్వాత పట్టణంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు కలిసి పార్టీ ప్రముఖుల చిత్రాలకు పాలాభిషేకం చేస్తూ విజయోత్సవం జరిపారు.

# యుద్ధ కాంక్ష వల్లనే ప్రపంచంలో అశాంతి



**ఖమ్మం సిటీ, మహా:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధ పిపాసి అని ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తూ ఇరాన్పై దాడికి తెగబడ్డాడని వామపక్షాల నేతలు ఆరోపించారు. కేవలం ఆయుధ వ్యాపారం కోసమే అమెరికా ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుందని అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచ పోలీసులా వ్యవహరించాలని ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్, సిపిఐ(ఎంఎల్) –న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు సిపిఐ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ఇరాన్పై అమానుషంగా దాడి చేస్తుందని గాజాపై ఇజ్రాయిల్ దాడిని సమర్థించడమే కాకుండా స్వయంగా ఇరాన్పై దాడికి పాల్పడడం సామ్రాజ్యవాద కాంక్షలో భాగమేనన్నారు. ప్రపంచ శాంతికి అమెరికా భంగం కలిగిస్తున్న భారత ప్రధాని మోడీ మౌనంగా ఉండటం పరోక్షంగా ట్రంప్ను సమర్థించడమేనన్నారు. గాజాలో మహిళలు, పసిపిల్లలు అని చూడకుండా ఇజ్రాయిల్ వరుస దాడులు చేస్తుందని దీనిపైన భారత్ తన వైఖరిని స్పష్టం చేయలేదని వారు దుయ్యబట్టారు.

# అశ్వారావుపేట అభివృద్ధికి వంద రోజుల ప్రణాళిక



**అశ్వరావుపేట, మహా:** అశ్వారావు పేట పట్టణాన్ని వేగంగా అభివృద్ధి చేయడానికి వంద రోజుల ప్రణాళిక సిద్ధమైంది. పట్టణానికి రూ. 15 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు, ఈ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ నాగరాజుతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారుల నుంచి ప్రగతి నివేదికలు తీసుకున్నారు. పనులన్నీ వంద రోజుల్లో పూర్తి అయ్యేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధికార పార్టీ నేతలు, పట్టణ ప్రజలు, వ్యాపారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



**ఎర్రుపాలెం, మహా:** ఎర్రుపాలెం మండలం బని గండ్ల పాడు ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో మాద కద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ మధు, ఎర్రుపాలెం ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## సీఎం రేవంత్ రెడ్డి.. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్లు







**ఖమ్మం, మహా:** రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షలకు పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని, రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రైతులను రుణ విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యత నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసే వారని, నేడు ఆ దోపిడినీ తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాలపై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీను సమావేశ పరుస్తారని అన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమం అని, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర, బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు



పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి

## నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం సిటీ, మహా:** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు. అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

**ఖమ్మం,మహా:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానికంగా ఓ విశేష కార్యక్రమం నిర్వహించబడింది. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ (లా %ఏ% ఆర్డర్) ప్రసాద్ రావు మాట్లాడుతూ ం మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిబద్ధతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. జూనియర్ కాలేజ్, ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మధ్య "స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్" నిర్వహించబడింది. మాదకద్రవ్యాలపై చైతన్యాన్ని పెంపొందించేందుకు నినాద రచనల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు. పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు గారు, "డ్రగ్స్ వాడకం ఒకసారి ప్రారంభమైతే అది వ్యసనంగా మారే ప్రమాదం ఉంది. యువత తన మేధాశక్తిని, జీవితం విలువను ఈ మత్తు పదార్థాలతో వృథా




చేసుకోకూడదు. మత్తు ద్రవ్యాల వినియోగం ఇప్పుడు కొందరికి ఫ్యాషన్, స్టేటస్ సింబల్‌గా మారింది. ఇది చాలా ప్రమాదకరం. ఒక్కసారి అలవాటు అయితే, ఆ మనిషి నేరప్రవణత వైపు పోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కుటుంబాలను దుఃఖంలో నెట్టే పరిస్థితులు ఏర్పడతాయి," అంటూ తీవ్రంగా హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, సమయానికి సరైన మార్గనిర్దేశనం ఇవ్వాలని కోరారు. "యువత నైతిక విలువలను పాటిస్తూ, సమాజానికి ఆదర్శంగా ఉండేలా తాము ఎదగాలి. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రదేశాల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించండి," అని అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్న నిశ్చయబద్ధతను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీజీఏఎన్బీ డీఎస్పీ శ్రీధర్, సీఐ విజయ్, ఖమ్మం అర్బన్ ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. మాదకద్రవ్యాలపై పోరాటం సమాజం మొత్తానికి కలిసికట్టుగా ఉండాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని వారు తెలిపారు.

## గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



**కామేపల్లి, జూన్ 24 మహా:** గ్రామాలలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశ గా అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, సమస్యలపై పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ, ఇల్లెందు నియోజకవర్గ ఇంచార్జి భానోతు హరిప్రియ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజా ఆరోగ్యం ,రహదారుల నిర్మాణం వంటి సమస్యలను సత్వరమే పరిష్కరించామన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తి విఫలం చెందారని అన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిత్యం నిర్వహించాలని, పింఛన్ ప్రతి ఒక్కరికి రూ 4000 చెల్లించాలని, ప్రతి మహిళకు రూ2500 నెలకు చెల్లించాలని, ఎన్నిక హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో జి రవీందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడ్ కృష్ణ ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, నాయకులు, సామ మోహన్ రెడ్డి, అజ్మీర రాజు, అనంత రాములు, కాట్రాల రాంబాబు, శ్రీనివాస్, ముత్యం రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**వైరా,మహా:** వైరా మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో దుండగులు ధ్వంసం చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, దళిత వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. ఘటనపై నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశించారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**ఖమ్మం క్రైమ్, మహా:** అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో న్యూ విజన్ కాలేజ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించిన ఏసీపీ శ్రీనివాసులు, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, ఆర్ఐ సాంబశివరావు, ఎస్సైలు రవి, సాగర్ పాల్గొన్నారు.





# గుంతల పాలైన బంజారా కాలనీ

**మధిర, మహా:** మధిర మున్సిపాలిటీ పరిధిలోని బంజారా కాలనీలో చేపట్టిన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రజలకు అనేక అవస్థలు తెచ్చిపెడుతున్నాయి. డ్రైనేజీ కోసం తవ్విన గుంతలు ప్రమాదకరంగా మారాయి. నడిరోడ్డుపై ఓపెన్‌గా ఉన్న ఆ గుంతలు గత 15 రోజులుగా అలాగే ఉన్నాయి. పనులు నత్త నడకగా సాగుతుండడంతో ప్రజలు తాగునీటి కోసం, రాకపోకల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తవ్విన గుంతలు కారణంగా తాగునీటి పైప్ లైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. త్రాగునీరు అందక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పైగా డ్రైనేజీ మూసుకుపోవడంతో మరుగుదొడ్ల నీరు బయటకు పొంగిపొర్లుతోంది. వర్షపు నీరు కూడా నిలిచిపోతూ చుట్టుపక్కల దారులన్నీ చెత్త చెదారులతో కప్పబడి ప్రమాదకరంగా మారాయి. ప్రజలు ప్రత్యేకంగా ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయం ఏమిటంటే, వృద్ధులు, చిన్నపిల్లలు, ద్విచక్ర వాహనదారులు ఈ మార్గాల్లో జారిపడి పడిపోతున్నారు. మట్టి కుప్పలు ఇంటి ముందు వేయడం వల్ల ఇంటి నుండి బయటకు రావడం సాధ్యం కావడం లేదు. ఏకంగా మానవ రాకపోకలకు అడ్డుగోడలు ఏర్పడుతున్నాయి. ఇంత ఘోరమైన ఇబ్బందులు ఉన్నా, ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. తవ్విన గుంతలు భద్రతా ప్రమాణాలు పాటించకుండా తెరిచి వదిలేయడం, పనులు పూర్తి చేసి గుంతలు పూడ్చకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. పైగా అధికారులు కూడా పర్యవేక్షణ కోణంలో విఫలమవుతున్నారు. ప్రజలు అన్నీ ఊహించుకొని ఓపికగా ఉంటే అధికారులూ, నాయకులూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితులపై తీవ్రంగా స్పందించిన బంజారా కాలనీ వాసులు, వెంటనే సమస్యలపై స్పందించి వాటిని పరిష్కరించ,?? డ్రైనేజీ పనులను నిలిపివేసేందుకు తమదైన రీతిలో ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారం లో ఉన్నవారి దృష్టికి పోవడం లేదన్న బాధ వినిపిస్తోంది.

# రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలి


**కూసుమంచి, జూన్ 24, మహా :** రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విషయంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలని కలెక్టర్ దురిశెట్టి అరవింద్ అన్నారు. మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా కూసుమంచి రైతువేదిక నందు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబురాలలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో హైదరాబాద్ లో జరిగిన సంబురాలను కలెక్టర్ రైతులతో కలిసి రైతువేదికనందు వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రైతులనుద్దేశించి మాట్లాడారు. అధికారులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 9రోజులలో రైతులందరి ఖాతాలలో పంటసాయం అందించిందన్నారు. ఈ నిధులు రైతులు విత్తనాలు, ఎరువులకోసం పెట్టుబడిగా వాడుకోవాలన్నారు. ఖమ్మంజిల్లాలో రైతు భరోసాకు 3,53794 మంది రైతులకు రూ. 4.36 కోట్లు ఖాతాలలో జమయ్యాయన్నారు. రైతులు ఏ సమస్య వచ్చినా ఏఈవో, ఏవో, ఏడీఏలకు సమాచారం అందించి తగిన సాయం పొందాలని సూచించారు. సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, విద్యుత్ శాఖ డీఈ, కూసుమంచి డివిజన్ ఏడిఏ సరిత, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వాణి, ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, ఏఈవోలు ప్రియాంక, రవీందర్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.



# భూమి అమ్మినోళ్ళే.. కేసులు పెట్టిస్తున్నారు

**మా పెద్దమ్మ, పెదనాన్నలను మాయమాటలతో నమ్మిస్తూ, నాటకం ఆడిస్తున్నారు**

- కావాలనే కుట్రలు చేసి.. తప్పుడు కేసు నమోదు చేయించారు..
- మా బాబాయ్ నాపై కుట్రపన్నారు - నాతో బయానా కట్టించి..వేరొకరికి అమ్మారు..
- ఇది న్యాయమా అని ప్రశ్నిస్తే..సంతకాలు ఫోర్జరీ అంటున్నారు
- ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధం
- విలేకరుల సమావేశంలో బాధితుడు మిడికంటి రాజశేఖర్ రెడ్డి



E-KYC Details as received from UIDAI

| S. No. | Aadhar Details | Address | Photo |
|---|---|---|---|
| 1 | Aadhaar No: XXXXXXXX4905 Medakanti Damayanti | Medakanti Damayanti, Address: W/O Abhi Reddy, 8-155, NA, NA, Khammam, INDIA | |
| 2 | Aadhaar No: XXXXXXXX9172 Ajay Kumar Reddy Ramini | Ajay Kumar Reddy Ramini, Address: C/O: R Narsi Reddy, 1-57, Pallepahad, M.turkapalle, Nalgonda, INDIA | |
| 3 | Aadhaar No: XXXXXXXX3762 Pedaveeti Narasimha Reddy | Pedaveeti Narasimha Reddy, Address: S/O: Pedaveeti Kashi Reddy, 16-1-501, reddy basti, Saidabad, Hyderabad, INDIA | |
| 4 | Aadhaar No: XXXXXXXX3121 Medakanti Abhi Reddy | Medakanti Abhi Reddy, Address: S/O Bhadra | |





GOVERNMENT OF TELANGANA
BHU BHARATI
Sale Deed
(SALE DEED)

**కూసుమంచి, జూన్ 24, మహా:** మా పెద్దమ్మ, పెద్దాయన భూమిని అమ్ముతానంటే కొనుగోలు చేశాను. రూ. 29లక్షల భయానగా ఇచ్చాను. అదే భూమిని మరోకరికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయించారు.. ఈ విషయం మా పెద్దమ్మ, పెద్దనాయనను అడిగితే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు.. మా బంధువు కావాలని విచ్ఛిన్నం చేయాలని తనపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని బాధితుడు రాజశేఖరరెడ్డి వాపోతున్నాడు. మంగళవారం కూసుమంచి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామపంచాయతీ పరిధి, గొల్లగూడెంకు చెందిన మిడికంటి రాజశేఖర్ రెడ్డి, తన సొంత పెద్దమ్మ, మిడికంటి దమయంతి, పెద్దనాన్న మిడికంటి అబ్బిరెడ్డిలకు కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో గల సర్వేనంబర్ 718/ఆ1, 946,950/ఆ, 950ఈ లలో గల 3ఎకరాల11గుంటల వ్యవసాయ భూమి ఉంది. అట్టి భూమిని దమయంతి, అబ్బిరెడ్డిలు రాజశేఖర్ రెడ్డికి ఎకరం అమ్మేందుకు సిద్దమై తన వద్ద బయానా పత్రం రాయించుకుని ముందుగా రూ. 10లక్షలు నగదు రూపంలో, రూ. 19లక్షలు బ్యాంకు నుంచి చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ అగ్రిమెంట్ 2022వ సంవత్సరం జూలై 4వ తేదీన జరిగిందని, ఇంకా మిగిలిన డబ్బులను చెల్లిస్తే తనపేరున రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఆనాడు అంగీకరించారని తెలిపారు. ఈ క్రమంలో ఖమ్మంరూరల్ మండలం ఓ పార్టీ నాయకుడు మిడికంటి చినవెంకటరెడ్డి చొరవ తీసుకుని, తనపై కక్షకట్టి పెద్దమ్మ దమయంతి, అబ్బిరెడ్డిలను మాయమాటలతో తనవైపు మలచుకుని బయానా అగ్రిమెంట్ లో సంతకాలు ఫోర్జరీ అని, డబ్బులు కూడా తమకు ఇవ్వలేదని అబద్ధం ఆడుతూ తనపైనే తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. అదే భూమిని వేరేవాళ్లకు అమ్మి, రిజిస్ట్రేషన్ చేస్తుండగా తాను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయాడు. దీనంతటికీ కారణం తన బాబా యేనని, తమ కుటుంబం ఎంతో ప్రేమాను రాగాలతో, అన్యోన్యంగా ఉండే వారమని తెలిపారు. మా బాబాయ్ కి ఎంతో చేశానని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉంటూ మా గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నానే ఆలోచనతో నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు మా బాబాయి దుర్బుద్ధితో తమపై కక్షకట్టి వయస్సు పై బడిన తమ పెద్దమ్మ, పెదనాన్నలతో అబద్ధం ఆడిస్తున్నాడని వాపోయాడు. ఇప్పటికైనా తనకు ముందుగా జరిగిన భూమి బయానా అగ్రిమెంట్ ప్రకారం తనకు న్యాయం చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

# కేజీ సిరిపురంలో రైతు భరోసా సంబరాలు

**వైరా, మహా:** వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మచ్చ బుజ్జి ఆధ్వర్యంలో ఈ సంబరాలు నిర్వహించబడాయి. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక్కో ఎకరానికి రూ. 12,000 చొప్పున రైతుల ఖాతాల్లో రూ. 9,000 కోట్లకు పైగా జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. ఇలాంటి రైతు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ నుంచే సాధ్యమవుతాయని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, అది రైతులకు ఉపయోగపడే ఒక్క చర్య కూడా తీసుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆశలు నెరవేరుతాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ శ్రేణి ప్రతినిధులు పాల్గొన్నారు.